# నవ వసంతం

**- డా. దుట్టా శమంతకమణి**

ఇల్లంతా పండగ సందడి. నిరాడంబరమైన గృహలంకరణ. మంద్ర స్థాయిలో సంగీతం. తాజా పుష్పాల సౌలభం. ఆహ్లాదంగా ఉన్న ఆ యిల్లు ఆ దంపతుల అభిరుచికీ, అనురాగానికీ ప్రతీకలా ఉంది.

"ప్రద్యుమ్నా! పరిగెత్తకురా, పడతావు" అంటూ మనవడిని మందలిస్తున్న భార్యను కళ్లారా చూసుకుంటూ..." ఈ వయస్సులోనూ ఎంతందంగా ఉంది. విషాదం అలుముకున్న సమయంలో 'అపరాజిత' రాకపోతే జీవితం ఇంత ప్రశాంతంగా, నిండుగా ఉండేదా?"

"ఏమిటాలోచిస్తున్నారు? మనవడితోపాటు మీరు కూడా ఎలా పరుగుతీయాలనా?" అంటూ ఆలోచనల్లోంచి అతన్ని బైటకు తెచ్చింది.

"ఇలా! రా! నా ప్రక్కన కూర్చో" అంటూ కళ్లతోనే అతను చేసిన అభినయం, చిరునవ్వుతో వెలుగుతున్న ఆ వదనం చూసి, ఇన్నేళ్లయినా ఈయన మారలేదు. ఈ నెమ్మదితనంతోనేగా నా మదిని దోచుకున్నారు". మురిపెంగా మనసులోనే అనుకుంది. తూగుటుయ్యాల గొలుసులు పట్టుకుని కూర్చోబోతున్న ఆమె నడుంపై చేయివేసి జాగ్రత్తగా పట్టుకున్నాడు "రఘురామ్". మొదట్నించీ అంతే! మాటకన్నా మౌనానికీ, చప్పుళ్లకన్నా స్పర్శకు ప్రాధాన్యత ఇచ్చేవాడు. పాతికేళ్లయినా, ఎప్పటికీ క్రొత్తగానే ఉంటుందతని స్పర్శ.

ఎదురుగా వంటింట్లో పెద్ద కోడళ్లిద్దరూ వంట మనిషికి సాయం చేస్తున్నారు. మూడవ కోడలూ, మనవలు పెరట్లో ఉన్నట్లున్నారు. "చంద్రం, శారదా వాళ్లకోసం రైల్వేస్టేషన్‌కి కారు తీసుకువెళ్లాడు." కూతురి రాకకోసం నీ అంతరంగం ఎదురుచూస్తున్నదన్న విషయం నాకు తెలుసులే" అన్నట్లు ధ్వనించింది రఘురామ్ గొంతు. ఎదురుగా గోడపై అత్తమామల ఫొటో తమవైపే చూస్తున్నట్లుగా అన్పించింది. గతంలోకి మనస్సు పరుగులు తీస్తుండగా, రఘురామ్ భుజంపై నెమ్మదిగా తల వాల్చింది అపరాజిత.

"ఉదయం 4.30 గం.లకు నర్సపూర్ ఎక్స్‌ప్రెస్‌లో యూనిట్ రాక విజయవాడ స్టేషన్ నుంచీ కారులో షూటింగ్ ప్రదేశానికి ప్రయాణం. ఒక్కరోజు షూటింగ్. సాయంత్రం తిరుగు ప్రయాణం. మిమ్మల్ని ఎక్కడ కలుసుకోవాలి?" కో డైరెక్టర్‌గా షెడ్యూల్ చెబుతూ ఫోన్‌లో రఘురామ్ అడిగిన ప్రశ్నకు అరక్షణం ఆలోచించింది అపరాజిత. "4.30 గం.లకు రైల్వేస్టేషన్‌లో కలుస్తాను. తెచ్చుకోవలసిన వస్తువులు చెప్పండి" అంది.

చేతులకు మట్టి గాజులు, చెవులకు సాదా దుద్దులు, బుట్ట చేతుల్లేని జాకెట్లు, నలుపైతే మంచిది. కాళ్లకు మెట్టెలు, పట్టీలు, మీకెంత బంగారం ఉన్నా వేసుకునేది పసుపుతాడు. ఈ షూటింగ్‌లో మీకు పేకప్ ఉండదు. ముతక నేత చీరెలు మేము తెస్తాము. రేపుదయం రైల్వే స్టేషన్‌లో కలుస్తాను. తన బాధ్యత అయిపోయిందని ఫోన్ పెట్టేశాడు రఘురామ్.

బ్యాగులో అన్నీ సర్దుకుంటున్న ఆమె ప్రసన్నవదనం, మెట్టెలు, పసుపుతాడు, సూత్రాల దగ్గరకొచ్చేసరికి వివర్ణమైంది. మహేశ్‌నుంచే విడిపోయిన తర్వాత, చట్టం దృష్టిలో ఇంకా తాను పరాధీన కాబట్టి, వాటినొక బాక్స్‌లో పెట్టి దాచింది. ధర్మేచ, అర్థేచ కామేచ అంటూ సమాజం ముందు భార్యాభర్తలయిన తాము వాగ్దానాలు నిలబెట్టుకోలేని వ్యక్తులయ్యారు. చెరోదారి అయ్యింది. పిల్లలిద్దరూ తన సంరక్షణలోనే ఉండిపోయారు. భవంతికి పునాదిలా మిగిలిపోయింది అపరాజిత. మరో స్త్రీతో మనుగడ సాగిస్తున్నాడు మహేశ్.



కలల లోగిళ్లు కన్నీటి సంద్రాలయ్యాయి. మోసపోయానన్న భావన జీవితంపై కసిని పెంచింది. నిరాశ లేదు, నిట్టూర్పులు లేవు. సాధించినదేమీ లేదు. ఇద్దరు పిల్లలను ఈ ప్రపంచంలోకి తేవడం తప్ప.

సమాజంలో ఉన్నంతగా నిలబడాలన్న సంకల్పం బలపడింది. చేస్తున్న ఉద్యోగం ఆర్థికావసరాలను తీరుస్తుంది. రచయిత్రిగా, అవకాశం వచ్చినపుడు నటిగా, ప్రయోక్తగా తన పాత్రను సమర్థవంతంగా పోషించుకోవటానికి అవస్థలుపడుతూనే ఉంది. మహేశ్ మాత్రం నిశ్చింతగా, భార్యాబిడ్డలు అన్న ధ్యాసలేకుండా గడిపేస్తున్నాడు.

తప్పులో భాగస్వాములైన ఇద్దరికీ సరైన శిక్ష వేయని సామాజిక న్యాయంపై కోపం, స్త్రీని వ్యక్తిగా గాక స్త్రీగానే చూసే మనుష్యులపై నమ్మకం తగ్గిపోతున్న స్థితిలో, తను చేస్తున్న పనిలో అంతిమంగా లభించే ఆత్మసంతృప్తి, తద్వారా పెదవులపై విరిసే విజయ దరహాసం కోసం "కష్టపడడమనే వ్యసనానికి బానిసైపోయింది" అపరాజిత.

"త్వరగా పడుకోరాదు" అలారం సెట్‌చేస్తూ కూతుర్ని హెచ్చరించింది శ్యామలమ్మ. మంచంపై ఒరిగినా, వదలని అంతర్మథనం, ఉదయాన్నే లేవాలన్న ఆలోచన వెరసి, అరగంట అరగంటకూ మెలకువ వస్తూనే ఉంది. "స్టేషన్‌లో కలుస్తాను" రఘురామ్ మాటలు పదే పదే విన్పిస్తున్నాయి. రెండు నెలలయ్యింది అతన్ని చూసి.

* * *

"చలిలో తల స్నానం వద్దంటే వినవు... వేణ్ణీళ్ల పెట్టుకో, ఫ్రిజ్‌లో పాలున్నాయి" మోకాళ్ల నెప్పులతో ప్రొద్దున్నే లేవలేని శ్యామలమ్మ కూతురికి మంచంపై నుండే సూచనలిస్తుంది. ఒంటరిగా, పిల్లలతో జీవితంతో పోరాటం చేస్తున్న కూతురికి సాయంగా ఉంటుందావిడ.

"కృష్ణా గేటు వేసుకో" అంటూ వాచ్‌మేన్‌ని నిద్రలేపుతున్న అపరాజితకు, "శుభోదయం కథానాయికగార్కి, మీ వాహనం సమాయుత్తమైయున్నది. మీ పాద స్పర్శకై తపిస్తున్నది. మిమ్ములను తోడ్కొని వెళ్లటకు ఈ సేవకుడు సిద్ధంగా ఉన్నాడు. 'నాటకీయంగా అంటున్న రఘురామ్ గొంతు' విన్పించింది.

"ఈ కాష్టం మానరా? అయినా పబ్లిక్ ప్లేస్‌లో సిగరెట్ కాలిస్తే ఐదువందలు ఫైన్ ఇవ్వండి. సరదాగా అతన్ని దబాయించింది అపరాజిత.

"అమ్మా తల్లీ! శాంతించు. ఫైన్ కట్టలేని పేదవాణ్ణి. అయినా ఈనాటిదా ఈ బంధం. నా 17వ సం.నుంచే అలవాటు. నా భార్యకన్నా ముందు వచ్చిన గర్ల్‌ఫ్రెండ్. ఆవిడ పోయింది... ఈవిడ మిగిలిపోయింది" సరదాగా చెబుతున్నట్లుగా ఉన్నా, అంతర్లీనంగా విషాదం ధ్వనించిందతని గొంతులో!

దశాబ్ద కాలంగా రఘురామ్ పరిచయం. ఇద్దరూ కొలీగ్స్. సాంస్కృతిక కార్యక్రమాలలో తరచూ కలుస్తుంటారు. అతనెక్కడుంటే అక్కడ సరదా, సంబరాలలో ఉంటుంది. నవ్వుతూ, నవ్విస్తూ ఉండే అతనంటే అపరాజితకు అపరిమితమైన గౌరవం. అందరికీ తలలో నాలుకలా ఉంటాడు.

నర్సాపూర్ ఎక్స్‌ప్రెస్ రాకతో ప్లాట్‌ఫారంపై హడావుడి. దూరంగా డైరెక్టర్ కిరీటి. సినిమాటోగ్రాఫర్ రెడ్డి గారు కన్పించడంతో "మీరు ఇక్కడే ఉండండి" అంటూ ముందుకు వెళ్లి వాళ్లను వెంటబెట్టుకొచ్చాడు రఘురామ్. పరస్పర పరిచయాలు, ఓ కప్పు కాఫీ, తర్వాత కారులో ప్రయాణం ప్రారంభమైంది. రఘురామ్ ప్రక్కన కూర్చోవలసి వచ్చింది అపరాజిత. ఒకరినొకరు తగలకుండా పొందికగా కూర్చున్నారు. తీయవలసిన షూటింగ్ గూర్చి ముగ్గురూ చర్చించుకుంటుండగా, వాళ్ల సంభాషణ వింటూ కారులోంచి బైటకు చూడసాగింది అపరాజిత. నవంబరు చలి, పొగమంచు, గ్రామసీమల సౌభాగ్యం, పచ్చదనం, అందంగా ఉంది ప్రకృతి. ఎప్పుడూ అందంగానే ఉంటుంది ప్రకృతి. కానీ, చూసే మనస్సు, దృష్టికోణంలోనే అంతా ఇమిడి ఉంటుంది.

* * *

"షూటింగ్‌కి ఇంకా రెండు గంటలుంది. ఈ చీరెలలో మీ జాకెట్‌కి మేచ్ అయ్యేది కట్టుకోండి. కార్ వచ్చే ముందు ఫోన్ చేస్తాను. టిఫిన్ కూడా అప్పుడే వస్తుంది. కళ్లు ఎర్రగా ఉన్నాయి కాస్త విశ్రాంతి తీసుకోండి" అంటూ తలుపు దగ్గరకు వేసి వెళ్లిపోయాడు రఘురామ్.

చలికి ఆరని కురులు గాలికి విరబోసి మంచం మీదకు ఒరిగిన అపరాజితకు నిద్ర రాలేదు. రఘురామ్

ఇంటి వైద్యం

★ వీర్యవృద్ధికి కపికచ్చు (దూలగొండి) విత్తులు, అశ్వగంధ, శతావరీ, కాకోలీ, క్షీరకాకోలి, ఋషభకము మూలకాలు సమ భాగాలుగా గ్రహించి 5-6 గ్రాములు 250 మి.లీ. పాలు, పంచదారతో కలిపి రోజుకు 2సార్లు సేవించాలి.

గూర్చి ఆలోచనలో పడింది. అతని భార్య చనిపోయి ఆరు సంవత్సరాలయింది. తల్లి సాయంతో పిల్లలిద్దరినీ పెంచుతున్నాడు. నాలుగు పదుల వయస్సులో స్త్రీ సహచర్యం అవసరమైనా, ఆ ఊసే లేకుండా నిగ్రహంతో ఉంటాడు. సామాన్యంగా ఇండస్ట్రీలో స్త్రీ పురుష సంబంధాలు చాలావరకూ రైలు ప్రయాణాల్లా ఉంటాయి. కానీ, రఘురామ్ విషయంలో ఆ సూచనలు ఏమీ లేవు. ఎవరి పేరులోనూ అతని పేరు ముడి పడలేదు.

సలక్షణమైన భార్య ఉన్నా, పొరుగింటి పుల్లకూర కోసం ఆశపడే మగాళ్ల మధ్య గుండె నిండా ప్రేమతో తన ప్రక్కన లేని భార్యను తలచుకుంటూ బ్రతుకుతున్న అతని వ్యక్తిత్వం నాటి శ్రీరాముడిని తలపిస్తూ ఉంటుంది. ఇన్నేళ్ల పరిచయంలో ఎన్నడూ ఈ రీతిగా ఆలోచించని తను, ఈమధ్య తరచుగా రఘురామ్ గూర్చి ఆలోచిస్తుంది. "గౌరవం స్థానంలో ఇష్టం ప్రారంభమయిందా?" ఉలిక్కిపడింది అపరాజిత. కారణం ఇన్నాళ్లా తన ప్రక్కన మరో రూపం ఊహించుకోలేదు.

ఆ రోజంతా రఘురామ్‌ని గమనిస్తూనే ఉంది. పని పట్ల అంకిత భావం, అందరితో మర్యాదగా మెలిగే తీరు. ఆమెకతను క్రొత్తగా కన్పిస్తున్నాడు. "నా ఆలోచనల్లో వచ్చిన మార్పు కారణం" అనుకోకుండా ఉండలేక పోయింది అపరాజిత. షూటింగ్ అయ్యేసరికి 7గం.లయ్యింది. స్నానాలయ్యేసరికి వేడివేడి భోజనం. వెంటనే కారులో తిరుగు ప్రయాణం. అలసిన మేను. చల్లగాలికి నిద్ర పట్టేసింది ఆమెకు. సడన్ బ్రేక్‌తో ఆగింది కారు. ఎవ్వరో అడ్డం పడ్డట్లున్నారు. ఆ కుదుపుకి ఉలిక్కిపడి లేచిన అపరాజితకు తను ఎక్కడుందో అర్థం కాలేదు. ఎప్పుడు ఒరిగిపోయిందో? రఘురామ్ ఒడిలో పసిపాపలా నిద్రపోతుంది. సిగ్గుగా అన్పించిందామెకు. "ఐయామ్ సారీ" అంటూ ఓ ప్రక్కకు సర్దుకు కూర్చుంది. ఏం మాట్లాడలేదు రఘురామ్. తర్వాత ప్రయాణమంతా, కిరీటి, రెడ్డిగార్ల సంభాషణం మధ్యే సాగింది. వింతైన హాయి, విచిత్రమైన నిశ్శబ్దం. అంతరంగంలో అలజడి. రఘురామ్‌లోనూ ఇలానే ఉందా? అంతకుమించి ఆచించలేకపోయింది.

"మరి ఉంటామండి..." త్వరలో మీ బొమ్మ థియేటర్లలో చూసుకోండి" డైరెక్టర్ మాటతో ఈ లోకంలోకి వచ్చింది. కారు తన ఇంటిముందు ఆగి ఉంది. "వెళ్లి వస్తానండి" అంటూ అందరివద్దా శెలవు తీసుకుని వచ్చేసింది. రఘురామ్ తననే చూస్తున్న ఫీలింగ్.

⁂

"భోజనం వడ్డించనా?" తల్లి మాటతో వాస్తవంలోకి వచ్చిన అపరాజిత... "వద్దమ్మా భోజనం చేసే వచ్చాను... పిల్లలు భోజనం చేశారా? అనడిగింది. "ఆ... అయిపోయింది. నీకోసం ఎదురుచూస్తూ నిద్రపోయారు". పోస్ట్‌మ్యాన్ రిజిస్టర్ పోస్ట్ తెచ్చాడు. తప్పని తెలిసినా, నీ సంతకం నేనే చేసి తీసుకున్నాను" అంది శ్యామలమ్మ.

ఏమై ఉంటుందా? అని ఆసక్తితో కవరు తెరచిన ఆమెకు మహేశ్ తరఫున లాయర్ పంపిన నోటీస్ కన్పించింది. తాము విడిపోయి అప్పుడే ఐదు సంవత్సరాలయింది. అతనిలో మార్పులేదు. కలసి ఉండాలన్న ఆసక్తి తనకు లేదు. నమ్మకం, విశ్వాసం, పరస్పర గౌరవాలు లేని వివాహ బంధానికి అర్థంలేదనిపించింది. ఒంటరి పోరాటం అలవాటైపోయింది. ఇంక ఈ విషయంలో ఆలోచించడం వృథా అనుకున్న అపరాజిత విడాకుల పేపర్లపై సంతకం చేసేసింది. న్యాయస్థానాల్లో పెరుగుతున్న విడాకుల కేసుల్లో మరోటి చేరింది. పిల్లలకోసం పోరాడుతాడేమోననుకున్న అపరాజితకు మహేశ్‌నుంచేపోటీ రాలేదు. ఆఖరుకి పిల్లలపైన మమకారం కూడా చచ్చిపోయిందన్నమాట" అనుకున్న ఆమె, భరణాన్ని తిరస్కరించింది. పిల్లల మెయింటెనెన్స్ గ్రాంట్ మాత్రం అంగీకరించింది.

⁂

కాలక్రమంలో మరో రెండేళ్లు. శ్యామలమ్మ కాలంచేసింది. మరింత ఒంటరిదైపోయింది అపరాజిత. ఎదుగుతున్న పిల్లల సంరక్షణ, ఉద్యోగ బాధ్యతలు... నటిగా కొనసాగనివ్వలేదు. పిల్లలను హాస్టల్‌లో ఉంచి

> "చూడమ్మా! నా గతం ఏదైనా ఫరవా లేదు. ఈ వయస్సులో మీ ఇద్దరివీ ఒంటరి జీవితాలే! స్త్రీ సహచర్యం లేని పురుషుడు మూఢుడవుతాడు. పురుషుని సహచర్యం లేని స్త్రీ వాడిపోతుంది. మీ అమ్మలాగే నేనూ ఓరోజు కాలగర్భంలో కలిసిపోతాను.



చదివించమన్న హితుల సలహా విన్పించుకోలేదు. తల్లిదండ్రుల ఒడిలో సుకుమారంగా, పువ్వుల్లా పెరగాల్సిన వాళ్లు ఇప్పటికే సగం కోల్పోయారు. తల్లీదండ్రీ అయ్యి పెంచసాగింది.

ఒంటరి జీవితంనుంచీ ఒలికే కన్నీటి బొట్లు సిరాచుక్కలుగా ప్రాణంపోసుకుని, ఆవేదనే అక్షరాలుగా ముద్రలో కనబడసాగాయి. సమకాలీన సమాజంలోని సమస్యలే ఇతివృత్తాలుగా మారి, చక్కటి కథాంశాలతో తెరపైకెక్కసాగాయి అపరాజిత రచనలు. స్క్రిప్ట్ రైటర్‌గా ఆమె సేవలు అవసరమైనప్పుడల్లా కలుస్తూనే ఉన్నాడు రఘురామ్. మనస్సులో అతనిపై మమకారం పెరిగింది. కానీ, ఇద్దరుబిడ్డల తల్లిగా తనను స్వీకరించగలడో లేదో ప్రస్తుతం ఉన్న స్నేహం పోతుందేమోనన్న ఆలోచనల్లో అపరాజిత నలుగుతున్న సమయంలో జరిగిందా సంఘటన.

⁂

అమ్మా నేను చెబుతూ ఉంటానే అపరాజితగారిని. ఆవిడే ఈవిడ. మేడమ్, అమ్మని ఇంకా మూడురోజుల వరకూ డిశ్చార్జ్ చేయరట. మీరిద్దరూ మాట్లాడుతూ ఉండండి. మనందరికీ హోటల్‌నుండే క్యారేజి తెస్తాను" అంటూ బైటకు వెళుతున్న కొడుకుని చూస్తూ "ఎంత చెప్పినా విన్పించుకోడు. ఈ వయస్సులో అన్ని విధాలుగా ఒంటరితనం అనుభవిస్తున్నాడు. నా తర్వాత ఇంటినీ పిల్లలను ఎవరు చూస్తారు? పెళ్లిచేసుకోమని ఎంత బలవంతపెట్టినా, విన్పించుకోడు. ఏమిటో కొన్ని జీవితాలలో విషాదం తప్ప, సంతోషం ఉండదు" ఆయాసంతో నెమ్మదిగా మాటలు కూడబలుక్కుంటూ అన్నది జానకమ్మ.

హాస్పిటల్‌లో అసందర్భమైనా, సంభాషణ ఆవిడే ప్రారంభించడంవల్ల, "ఆయన మనస్సులో ఎవరైనా ఉన్నారేమో? లేక సామాజిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని అడుగువేయడం లేదేమో?" అనేసింది అపరాజిత.

"ఆమాట నోరు తెరచి చెబితేగదా! ఆ ధ్యాసే ఉండదు. అలసిన శరీరంతో వస్తాడు. స్నానం, భోజనం, నిద్ర అంతకుమించి ఆలోచన ఉండదు. కానీ, ఈమధ్య వాడి మొహంలో మెరుపు కన్పిస్తుంది. దానికి కారణం నువ్వే అపరాజితా! మీ ఇద్దరిలో పరస్పర అభిమానం, ప్రేమా ఉన్నా, బైటపడటం లేదని నాకన్పిస్తుంది" జానకమ్మ మాటలకు ఉలిక్కిపడింది. తల్లి హృదయం. జీవితాన్ని చూసిన అనుభవం ఆమెది. "ఆంటీ" అర్థోక్తిలో ఆగిపోయింది అపరాజిత.

"చూడమ్మా! నా గతం ఏదైనా ఫరవాలేదు. ఈ వయస్సులో మీ ఇద్దరివీ ఒంటరి జీవితాలే! స్త్రీ సహచర్యం లేని పురుషుడు మూఢుడవుతాడు. పురుషుని సహచర్యం లేని స్త్రీ వాడిపోతుంది. మీ అమ్మలాగే నేనూ ఓరోజు కాలగర్భంలో కలిసిపోతాను. నా కొడుకుని తల్లిగా చెప్పడం లేదు. సాటి స్త్రీగా సలహా ఇస్తున్నాను. రఘుకి భార్యగా మా యింటికి రా! అతని భార్య రూపం మదినుండీ చెరగడానికి కొంతకాలం పడుతుంది. సహనం వహించు. పిల్లల వలన సమస్యలు వస్తాయి. ఓర్పు వహించు. కాలం అన్ని సమస్యలకూ పరిష్కారం చూపుతుంది. నీకిష్టమైతే చెప్పు. రఘుని ఒప్పించే బాధ్యత నాది. వాళ్ల నాన్నగారు కూడా మంచంలోనే ఉన్నారు. మేముండగానే నీవు మా యింట్లో దీపం పెడితే బావుంటుంది ఏమంటావు?" అనునయంగా అడుగుతున్న ఆమె మాటలు గుండె లోతుల్లోని వేదనను రెండు కన్నీటి బొట్లుగా అపరాజిత బుగ్గలపైకి తెచ్చాయి.

"సరే ఆంటీ! మీ అబ్బాయిని ఒప్పించండి."

"ఏమిటి, నన్ను ఒప్పించమంటున్నారు? మా అమ్మ ఏమన్నా ప్రపోజల్ పెట్టిందా? ఈవిడ అనారోగ్యానికి, మందులు తినడం మానేసి, మెదడు తింటుంది... ఏమ్మా! అపరాజిత మెదడు రుచిగా ఉందా? హాస్యంగా అంటున్న రఘురామ్‌ని చూస్తూ "అదేమీ లేదుగానీ... మీరు కూడా కూర్చోండి! వడ్డిస్తాను" అంటూ చనువుగా ముందుకొచ్చిన ఆమె మొహంలోని వింత కాంతి, క్రొత్త సందేశాన్నిచ్చింది రఘురామ్‌కి.

⁂

రఘురామ్‌ని, అపరాజిత అంగీకరించినంత త్వరగా, పునర్వివాహానికి అతనంగీకరించలేదు. ఆరు నెలలు, అతన్ని ఒప్పించడానికి పరస్పర అవగాహనతో సహజీవనం ప్రారంభించడానికి మరో ఆరు నెలలు పట్టాయి.

కాలంచేసిన మాయో? పిల్లల పట్ల, తల్లిదండ్రుల పట్ల, తన పట్లా అపరాజిత కనబరిచే ప్రేమో, నెమ్మదిగా రఘురామ్ ఆమెమీద ఆధారపడుతూ... అపరాజితకు ఐదో బిడ్డయ్యాడు. భర్తను, బిడ్డగా లాలించే అదృష్టం ఎంతమంది స్త్రీలకు దక్కుతుంది? ఉద్యోగం, సంసార జీవితాలను బ్యాలెన్స్ చేసుకుంటున్న అపరాజితలోని రచయిత్రికి అన్యాయం జరగకుండా, ఆమె కలానికి పాళీ అయ్యాడు రఘురామ్. ఆలోచనల్లో సారూప్యం, అవగాహన, పరస్పర సహకారం, నమ్మకం, నీ బిడ్డలూ... నా బిడ్డలూ-, నీ డబ్బూ... నా డబ్బూ... ఇవేమీ లేకుండా "ఛిద్రూపం"లా సాగుతున్న వారి సంసారంలో అత్తమామలు చనిపోవడం తప్ప మరే లోటూ లేదు.

ఇంటి వైద్యం

★ నపుంసకత్వ నివారణకు గోక్షుర (పల్లేరుకాయలు) విధారీ సమ భాగంలో గ్రహించి పాలుకలిపి రోజుకు 3సార్లు పాలతో సేవించాలి.

